TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 338 | మంగళవారం 15-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

### విద్యార్థుల ఆత్మహత్యలపై

## నివేదికివ్వండి..

**న్యూఢిల్లీ, జూలై 14:** ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రస్తుత యథాతథ స్థితిని తమకు నివేదించాలని పశ్చిమబెంగాల్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం పట్ల జస్టిసలు జె.బి.పార్ధీవాలా, ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న న్యాయవాది.. అపర్ణ భట్ సంబంధిత శాఖ సహకారాన్ని కోరారు. 2023 మే 4న ఐఐటీ – ఖరగ్‌పూర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడితే, మే 8న కేసు నమోదుకు దారి తీసిన పరిస్థితులతోపాటు దర్యాప్తుపై తాజా పరిస్థితిని తెలియజేయాలని పశ్చిమ బెంగాల్ పోలీసులను కోరింది.

## అన్ని గ్రామాల్లో హనుమాన్ ఆలయాల నిర్మాణం

### కాలనీల్లో కులదేవతల గుడులూ అభివృద్ధి: సురేఖ



**పరిగి, జూలై 14:** కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) పథకం నిధులతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హనుమాన్ ఆలయాల నిర్మాణాన్ని చేపట్టామని, అలాగే కాలనీల్లో కుల దేవతల ఆలయాలను కూడా దశల వారీగా అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగి, కులకచర్లలో సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనమహోత్సవం కింద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని, పదేళ్లలో ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆలయాల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# స్థానికంపై కమలం గురి

**పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ..**

**'బీజేపీ వస్తేనే స్వర్ణ తెలంగాణ' నినాదంతో ప్రజల్లోకి**

**నేడు రాష్ట్ర పదాధికారులతో ప్రత్యేక వర్క్‌షాప్**

**జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టిన ఎన్ రాంచందర్‌రావు**

**హైదరాబాద్, జులై 14:** స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పంచాయతీ నుంచి మున్సిపాలిటీల వరకు పట్టు సాధించే దిశగా వ్యూహాత్మక కార్యాచరణను రూపొందిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు బీజేపీ అ?ధికారంలోకి వస్తేనే 'స్వర్ణ తెలంగాణ' సాధ్యం అన్న నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం, గ్రామీణ ప్రాంతాల్లో మండలం, నగరాల్లో డివిజన్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించనుంది. గ్రామాలవారీగా తమ బలం, బలహీనతలపై కూడా బీజేపీ నివేదికలను రూపొందించుకుంది. వీటి ఆధారంగా స్థానిక పార్టీ క్యాడర్‌తో సమీక్షించి అందుకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి సన్నద్ధమైంది. మంగళవారం రాష్ట్ర పదాధికారులకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనుంది. ఏయే ప్రాంతాల్లో పార్టీకి పట్టుంది.. ఎక్కడ బలహీనంగా ఉంది.. వంటి అంశాలను ఇందులో సమీక్షించనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కూడా హాజరు కానున్నారు. మరోవైపు, రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను ఐదు జోన్‌లుగా విభజించిన పార్టీ నాయకత్వం, ఆయా జోన్‌ల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. ఉమ్మడి హైదరాబాద్, నల్గొండ జిల్లాల నాయకులకు మంగళవారం సాయంత్రం శిక్షణా సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై బుధవారం కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. స్థానిక సంస్థల్లో సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడం ద్వారా ఆయా ప్రాంతాల్లో ఓటు బ్యాంకు పెంచుకోవచ్చని కమలనాథులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే తాము గణనీయంగా బలపడ్డామని భావిస్తున్న కమలనాథులు, చట్టసభల ఎన్నికల్లాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు పెంచుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో చాలా చోట్ల పార్టీ కొంత బలహీనంగా ఉన్నమాట వాస్తవం. ఆ ప్రాంతాల్లో బలోపేతం కావాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కూడా మాకు అభ్యర్థుల్లేరు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. గతంతో పోలిస్తే మెరుగుపడినా, ఇంకా చేయాల్సింది చాలా ఉంది" అని పార్టీ సీనియర్ నేత ఒకరు స్పష్టం చేశారు. పార్టీ బలహీనంగా ఉన్న జిల్లాల్లో ఒకటైన ఉమ్మడి నల్గొండ నుంచి రాంచందర్‌రావు క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభించడం విశేషం. తొలిదశలో నల్గొండ, సూర్యాపేట జిల్లాలు, ఆ తర్వాత ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఆయన పర్యటిస్తారు. ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18, 19తేదీల్లో రాంచందర్‌రావు ఉత్తర తెలంగాణలో పర్యటించనున్నారు. 25, 26 తేదీల్లో దక్షిణ తెలంగాణ పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లే అవకాశం ఉందని పార్టీవర్గాలు వివరించాయి. కాగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవడమే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ స్పష్టం చేశారు. ఇందుకోసం, పార్టీ నాయకత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతోందని ఆయన చెప్పారు.

### బీసీలకు 42శాతం

## రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం**

**నల్లగొండ పర్యటనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యలు**



**నల్లగొండ టౌన్, జూలై 14:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని, అయితే తాము మతపరమైన రిజర్వేషన్లను ఒప్పుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత తొలిసారిగా నల్లగొండకు వచ్చిన ఆయన కార్యకర్తల సమ్మేళనం అనంతరం మీడియాతో మాట్లాడారు. 42శాతం రిజర్వేషన్లలో 10శాతం ముస్లిం రిజర్వేషన్లను (మతపరమైన రిజర్వేషన్లు) వ్యతిరేకిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు కూడా దీనిని అంగీకరించలేదని ఆయన గుర్తు చేశారు. మతపరమైన రిజర్వేషన్ల వల్ల అసలైన బీసీలకు నష్టం జరుగుతుందని రాష్ట్ర బీసీలు గుర్తించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి కార్యకర్తలకే రేషన్‌కార్డులు ఇచ్చే ప్రయత్నం చేస్తోందని, ఇప్పటికే దళారులు రంగంలోకి దిగారని ఆయన ఆరోపించారు. నల్లగొండ గడ్డపై కుటుంబ పాలనను అంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పోరాడాలని, బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాంచందర్‌రావు చెప్పారు.

## రేషన్‌కార్డు.. పేదల

# ఆత్మగౌరవ ప్రతీక

### 5.61 లక్షల కుటుంబాలకు కొత్త కార్డులు.. 3.10 కోట్ల మందికి సన్నబియ్యం



- దండగన్న సాగును పండగ చేశాం..
- రైతుల ప్రతి ధాన్యపు గింజనూ కొన్నాం
- మహిళలను ఆర్టీసీ బస్సుల యజమానులను చేశాం
- ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లయ్యే నాటికి నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేసి తీరుతాం
- ప్రాజెక్టుల నాణ్యతపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా?.. 2034 దాకా కాంగ్రెసదే అధికారం
- సూర్యాపేట జిల్లాలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇది తెలంగాణ చరిత్రలో నిలిచిన రోజు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నల్లగొండ, సూర్యాపేట, జూలై 14:** తెలంగాణలో ప్రభుత్వం అందించే రేషన్‌కార్డు కేవలం సరుకులు అందించే పత్రం మాత్రమే కాదని, పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆకలి తీర్చే ఆయుధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కానీ, గత పదేళ్ల పాలనలో బీఆర్ఎసకు ఏనాడూ పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, సన్నబియ్యం అందించాలన్న ఆలోచన కూడా రాలేదని ఆరోపించారు. తాము మాత్రం రాష్ట్రంలో 26 లక్షల మందికి రేషన్‌కార్డులు ఇచ్చామని, 5.61 లక్షల కొత్త కార్డులు ఇస్తున్నామని తెలిపారు. 3.10 కోట్ల మందికి రేషన్‌ద్వారా సన్నబియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో బెల్టుషాపులు తెరిస్తే.. తాము రేషన్ షాపులు తెరుస్తున్నామని చెప్పారు. పేదలు సన్నబియ్యం అన్నం తింటుంటే.. బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. దండగ అన్న వ్యవసాయాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పండగ చేశామన్నారు. ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రూ.500 బోనస్ ఇచ్చామని, 25,55,965 మంది రైతులకు రూ.25 వేల కోట్లు వెచ్చించి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే 1.50 కోట్ల ఎకరాలకు, 70 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్ల రైతుభరోసా అందించి మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొన్నామని, దేశంలోనే అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 2.85 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి రికార్డు సృష్టించామని అన్నారు.

### హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా

## ఏకే సింగ్

**త్రిపుర హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ**

**త్రిపుర సీజేగా జస్టిస్ ఎం.ఎస్.రామచందర్ రావు నియామకం**



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 14**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) నియమితులయ్యారు. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిసగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ సోమవారం కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయనతో పాటుగా దేశంలో నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, ఐదు హైకోర్టులకు కొత్త సీజేలను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణతో పాటు త్రిపుర, మద్రాస్, రాజస్థాన్ హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు బదిలీపై రానున్నారు. మధ్యప్రదేశ్, ఝూర?ండ్, కర్ణాటక, గువాహటి, పట్నా హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. జస్టిస్ ఏకే సింగ్‌ను తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం మే 26న సిఫారసు చేసింది. దానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. అంతకుముందు చీఫ్ జస్టిసగా పనిచేసిన అలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయినప్పటి నుంచి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను బదిలీ చేసింది.

### నాకు రక్తం బలి కావాలి..

## లేదంటే అల్లకల్లోలమే!

**- మహమ్మారి వస్తుంది.. అగ్ని ప్రమాదాలూ ఉంటాయి**

**- ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయి - రంగంలో మాతంగి స్వర్ణలత భవిష్య వాణి**



**సికింద్రాబాద్, జూలై 14:** బోనాల జాతరను సాకలు పోసి బాగా చేసినా.. ప్రతిసారి చేసినట్లే ఈసారి కూడా పొరపాటు చేశారని రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత మండిపడ్డారు. తనకు రక్తం బలి కావాలని, లేకపోతే అల్లకల్లోలం జరుగుతుందని హెచ్చరించారు. 'మీరు మాత్రం ఆరగిస్తారు.. నాకు మాత్రం బలి ఇవ్వరా?' అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో మహమ్మారి వస్తుందని, అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో సోమవారం ఉదయం రంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. తనకు పూజలు సరిగా నిర్వహించాలని.. అలా చేయకపోతే రక్తం కక్కుకొని చస్తారని, పూజలు సరిగా నిర్వహించకపోవడం వల్లే మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది తన కోరికలు చెబుతున్నానని, అయినా పండుగ సందర్భంగా ఏదో ఒక ఆటంకం కల్పిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు వారాల పాటు తనకు పూజలు చేసి, సాక పోసి ఆనందపరచాలన్నారు. తన రూపాన్నిపెట్టడానికి కూడా అడ్డు పడుతున్నారని అన్నారు.. తనను మొక్కే వాళ్లు ఉండాలని, నిందలు వేసే వాళ్లు ఉండకూడదన్నారు. తనను కొలిచే వారికి ఎప్పుడూ తోడుగా నిలబడతానని చెప్పారు. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని చెప్పారు.

### కాంగ్రెస్ సర్కార్‌పై

## బురద జల్లుతున్న బీఆర్ఎస్

**- పదేళ్లలో తప్పులు చేసి.. మాపై నిందలా? - జలాల సమర్థ వినియోగమే లక్ష్యం: భట్టి**

**- కాంగ్రెస్ అంటే సాగు, కరెంటు, ప్రాజెక్టులు - మాకు భగవంతుడి ఆశీర్వాదం: పొంగులేటి**

**- పాలేరు నుంచి సాగర్ జలాలు విడుదల**



**ఖమ్మం/కూసుమంచి, జూలై 14 :** పదేళ్ల పాటు అధికారంలో ఉండి తప్పు మీద తప్పు చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడడంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అదే పార్టీ నేతలు తమపై నిందలు మోపడం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం నుంచి జిల్లాలోని సాగర్ రెండో జోన్ ఆయకట్టుకు సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన సాగర్ జలాలను విడుదల చేశారు. అనంతరం పాలేరులో భట్టి విలేకరులతో కృష్ణా బేసిన్‌లో ఏపీ ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు కడుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. పైగా, రోజుకు 11 టీఎంసీల నీరు తరలించేందుకు వీలుగా ప్రాజెక్టులు నిర్మించేందుకు బీఆర్ఎస్ పెద్దలు సహకరించారని ఆరోపించారు. గతంలో వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ తాము ముందుకు పోతున్నామని, కృష్ణా, గోదావరి జలాలను సమృద్ధిగా వినియోగించు కోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులని వ్యాఖ్యానించారు. భగవంతుడి దయ తమ ప్రభుత్వానికి ఉందని, అందువల్లే వ్యవసాయానికి నీరు విడుదల చేయగలుగుతున్నామన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం
# అఖిలపక్షాల ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 14**
రామన్నపేటలోని సుభాష్ సెంటర్లో సోమవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికిఅఖిలపక్ష పార్టీల నాయకులు, యువజన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తో కలిపి నియోజకవర్గ సాధన కోసం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది . అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్లీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్యమత్యంతో ఉండి మన నియోజకవర్గ ఆకాంక్ష అందరికీ ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య వహించగాకరపత్రాలు విడుదల చేసిన వారిలో నాయకులు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ ,ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ,బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్,టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్,వర్తక వ్యాపారుల సంఘం నాయకులుపోతరాజు శంకరయ్య,,ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్,టిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులుబత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 22న భువనగిరిలో నిర్వహించి పెన్షన్ దారుల సన్నాహక గర్జన విజయవంతం చేయాలి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధీ జులై 14**
వీహెచ్పీఎస్ ఎంఆర్పిఎస్ ఆసరా పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో స్థానిక గెస్ట్ హౌస్ లోవికలాంగుల హక్కుల పోరాట సమితి ,ఆసరా పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పిఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూజులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన ఛలో పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను



ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న జనగామ జిల్లా లో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో నోముల క్రిష్ణ, ముత్యాల లింగయ్య, లక్ష్మయ్య ,కొండగడప నరేష్, నల్ల రమేష్, కుమార్ ,నల్ల సాయిలు, నల్ల యాదమ్మ లు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే సహించేది లేదు

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 14**
రామన్నపేటలో అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని చూస్తే మరో మహా పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించినా పరిశ్రమ ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించకుండా నిర్మాణం పేర్లు మార్చుకుంటూ మరో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఒక్క ఇటుక కూడా పేర్చనివ్వమని అన్నారు. ప్రజారోగ్యం దెబ్బతింటుందని భావితరాల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని ప్రజలంతా ఆందోళన చేసి తిప్పి కొట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమ పెట్టాలని చూస్తే పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో తిరగబడతారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అంబూజ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పమని బహిరంగంగా ప్రకటించేలా, కాలుష్య పరిశ్రమ నెల కోల్పకుండా చూసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఇతర రాజకీయ పక్షాలను,ప్రజలను కలుపుకొని సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు బహిరంగంగా చెప్పకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల నాయకులు గొరిగె సోములు,గాదె నరేందర్, నీల అయిలయ్య,నాగటి ఉపేందర్,పులి బిక్షం,తాళ్లపల్లి జితేందర్, గంటెపాక శివకుమార్, మునికుంట్ల లెనిన్,గంగాదేవి అంజయ్య,కన్నెబోయిన యాదయ్య, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు,గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ పట్టణంలోని పేదల కోసం అదనంగా
# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 14**
వలిగొండ పట్టణంలో అనేకమంది నిరుపేదలు ఉన్నప్పటికీ కేవలం 64 మందికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయడం వల్ల అనేకమంది పేదలు ఇండ్లు పొందలేకపోయారని ప్రభుత్వం అధికారులు వెంటనే వలిగొండ పట్టణంలో నిరుపేదల కోసం అదనంగా 200 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు సోమవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద



నిరుపేదలైన లబ్ధిదారులతో స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మండల కేంద్రంగా ఉండి పెద్ద జనాభా కలిగిన పట్టణంలో అనేకమంది పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని కేవలం 64 ఇండ్లు కేటాయించడం వల్ల అనేకమంది లబ్ధిదారులుగా ఉన్నప్పటికీ వారికి ఇండ్లు మంజూరు కాకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా మండల పరిధిలోని ఇతర గ్రామాల నుంచి వలస వచ్చి నివాసముంటున్న అనేకమంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని ప్రభుత్వం అధికారులు వెంటనే అదనంగా 200 ఇండ్లను వలిగొండ పట్టణానికి కేటాయించాలని అదేవిధంగా మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోవడానికి సిద్ధంగా లేని వారందరినీ గుర్తించి వారి స్థానంలో నిరుపేదలుగా ఉన్న అర్హులకు వాటిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఐద్వా పట్టణ కార్యదర్శి శీలం ఇందిర, సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, ధ్యానబోయిన యాదగిరి, పైనీ శోభ, మారగొని యాదమ్మ, మేడిగ శోభ,ఆదిమూలం లలిత, బిభాను బల్వీర్ సింగ్, మారగోని నాగమణి, కుక్కల నరసింహ, ధ్యానబోయిన సమ్మయ్య, చిలకమర్రి అనిత, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ మురళీధర్ రాజ్**

**తొవ్వ, కేసముద్రం, జూలై 14:**



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మురళీధర్ రాజు అన్నారు. కేసముద్రం పట్టణం అమీనాపురంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు ,ట్రాఫిక్ రూల్స్ తదితరుల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదివే లక్ష్యం కావాలని ఇష్టంతో చదవడం ద్వారా లక్ష్యాన్ని చేరుకోవచ్చని ,పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలకు మీ తల్లిదండ్రులు ఎలా మోసపోతున్నారనీ, వివరించితెలియపరిచారు. మరియు 100 నెంబర్ గురించి బాలిక సంరక్షణ మైనర్ వ్యూహాలు ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ విద్యార్థులు వాడవద్దని,డీపీ ఫోటోలు ఎప్పుడు కూడా పెట్టవద్దని మార్ఫింగ్ జరిగి చాలా మోసపోతున్నారని, విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని ఇతరులకు తోడ్పడుగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు హెయిర్ స్టైల్ మార్చుకోవాలని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని అలా చేసిన మీ తల్లిదండ్రులు జైలుకు వెళ్లే ప్రమాదం ఉందని పాఠశాల ఆవరణలో షీ టీం ఎప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు.

## చిరు వ్యాపారి బోశెట్టి శ్రీనివాస్ దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్

**శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్.**



**తొవ్వ, కేసముద్రం,జూలై 14:**
కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామం హనుమంతరావు కాలనీ కి చెందిన బోశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని శ్రీనివాస్ పార్ధివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. బాధితుడి కుటుంబ సభ్యులు మృతుని భార్య నర్సమ్మ, కుమారులు అశోక్,హరి లను ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని దహన సంస్కారాలకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కాలనీ వాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు..సమ్మిగౌడ్ తో పాటుఎర్రం శెట్టి అశోక్,ఎండి పాషా,నరేష్,సాంబ, ఇమ్రాన్,సురేష్,పవన్, వెంకట్,మహేష్,గణేష్,రంజిత్, శ్రీకాంత్,రమేష్,శేఖర్, దేవా,హరి సింగ్,సన్నీ, శ్రీకాంత్,నాగరాజు,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జులై 14**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. జలంధర్ రెడ్డి సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని జిల్లాలో వలిగొండ మండలంను అన్ని రంగాల్లో ప్రథమ భాగంలో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కే నాగరాజు, వి నరేందర్, జై సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుంబాల శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్

**తొవ్వ, నర్సింహులపేట. జులై. 14**



నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కుంభాల శ్రీశైలం సతీమణి కుంబాల లింగ మల్లమ్మ కుటుంబ సభ్యులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సోమవారం పరామర్శిం చడం జరిగింది.చిమ్ముల వెంకట్ రెడ్డి, మేకల వెంకన్న, పాతూరి మధు రెడ్డి, మంచాల శ్రీశైలం, దారం వేదయ్య, భూక్య వీరు నాయక్, పాతూరి వెంకట్ రెడ్డి, లక్పతి, చిది మల్ల యుగంధర్, అలువాల వెంకన్న, అబ్దుల్ రెహమాన్, జక్కుల రాములు, నాయిని ఉప్పులయ్య, జక్కుల ఏకాంత, షేక్ రజియా తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్, జూలై.14**
గ్రీవెన్స్ లో దరఖాస్తులు సమర్పించిన ప్రజల యొక్క వినతులను అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ప్రజలనుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొందిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోక పోవడం వలన తన పేరు మీద ఉన్న వేరే స్థలంలో అట్టి సాంక్షన్ ఇప్పించగలరని కోరారు. గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున, అట్టి విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు.బయ్యారం మండలం కోతగూడెం గ్రామానికి చెందిన బానోత్ రాములు తనకు బ్యాంకు వారు రుణమాఫీ చేయలేదని, అదే విధంగా బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా పై అధికారుల నుండి లెటర్ కావాలని అడుగుతున్నారని, దయచేసి బ్యాంకు వారికి లెటర్ ఇప్పించి లోను ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం సీతానాగారం గ్రామం భూక్య ధర్మ తండాకు చెందిన దారావత్ రాజీ భర్త తేజ్యా తన భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడని, రేషన్ కార్డులో నా పేరు వేరే వారి కార్డుపై తప్పుగా చేర్చినందున ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని, దయతో తనకు రేషన్ కార్డులోని తప్పును సరిచేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్, ప్రెస్ రిజిస్ట్రేషన్, ఆర్.ఎన్.ఐ అనుమతులు లేకుండా ఇష్టాను రీతిగా వార్తలు రాస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి (189) దరఖాస్తులను సంబందిత శాఖ అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి.సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, ఇంచార్జి సి.పి.ఓ అశోక్, ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎల్.డి.ఎం యాదగిరి, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఇంచార్జి డి.డబ్ల్యూఓ శిరీష, ఎంప్లాయి మెంట్ అధికారి రజిత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సాధన కోసం కరపత్రం ఆవిష్కరణ

**యాదాద్రి జిల్లాబీరామన్నపేట, తొవ్వ ప్రతినిధి:జులై 14**
నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద సోమవారం విద్యార్థులు, ఉద్యమకారులు ,సాధన సమితి సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హాజరైన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2008లో డీలిమిటేషన్ ఉందని రామన్నపేట నియోజకవర్గం రద్దు చేయడం జరిగింది అని తెలిపారు.అయితే పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గం అయిన రామన్నపేట ను, మళ్ళీ నియోజకవర్గంగా చేయడానికి అన్ని విధాల అవకాశాలు, ఆఫీసులు, కోర్టు లు, డిగ్రీ కాలేజ్ ఉన్నందున మనందరం ఐక్యమత్యంతో ఉండి మన నియోజకవర్గ సాధన కోసం అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా కార్యక్రమాలు రూపొందించి మన నియోజకవర్గాన్ని సాధించుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు.ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె చాంద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల నరేందర్ ,బిజెపి మండల మాజీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య సిపిఐ జిల్లా నాయకులుఎర్ర రమేష్,టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్,పోతరాజు శంకరయ్య ,గంగాపురం యాదయ్య, పిఆర్పిఎస్ మండల అధ్యక్షులు వర్కాల గోపాల్,




ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, టిఆర్ఎస్వి నాయకులజెట్టి శివప్రసాద్, వివిధ పార్టీల నాయకులుబత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, శ్రీ రామోజీ నరసింహ చారి, బందెల అశోక్,బాలగోని నరసింహ, కళ్లెం రామచంద్రం, వీరమల్ల ముత్తయ్య, రాపోలు రమేష్, అమరేందర్ రెడ్డి,ఆకటి శంకర్, ఎర్ర బిక్షపతి, చినపాక రమేష్, కూనూరు కృష్ణ, ఆవుల నరేందర్, వీరమల్ల సత్యనారాయణ, ఎస్ తిరుమలేశ్, బాసాని రాజు, మధు,ఉపేందర్, శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల నడుమ జన్మదిన వేడుకలు

**తొవ్వ ,మహబూబాబాద్ ,జులై 14:**
బంధు, మిత్రులతో ఆనందంగా.. హట్టహాసంగా వేలాది డబ్బులు ఖర్చు పెట్టి పుట్టిన రోజులు వేడుకలు జరుపుకుంటున్న వేళ..సింగపూర్ లో నివాసముంటున్న మర్రి ప్రియరాగ రెడ్డి తన పుట్టిన గడ్డపై అనాథాశ్రమంలో సోమవారం నిర్వహించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ సెక్రెటరీ అయిన పరకాల రవీందర్ రెడ్డి తన కూతురు ప్రియరాగ రెడ్డి కోరిక మేరకు మానుకోట దైవకృప అనాథాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు చేపట్టారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బానోత్ వీరన్న అధ్యక్షతన అనాథ పిల్లల మధ్య కేక్ ను సీనియర్ లయన్స్ క్లబ్ బాధ్యులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి కట్ వారికి తినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు డాక్టర్ వీరన్నతో కలిసి మాట్లాడుతూ .. ఎన్ఆర్ఐగా ఉన్న ప్రియరాగ రెడ్డి తన ప్రతి పుట్టిన రోజును ఇలా అనాథ పిల్లల మధ్య జరుపుకోవాలని నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు.




ఆమెకు ఎందరో బంధుమిత్రులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు లేని అనాథల మీద ప్రత్యేక మమకారంతో వారి నడుమ వేడుక జరుపుకోని వారికి ఒకపూట మంచి భోజనం, పండ్లు, స్వీట్లు అందించేదానిలో ఉండే ఆనందం మాటల్లో చెప్పలేనిదన్నారు. తమ, తమ పిల్లల పుట్టిన, పెళ్లి రోజులు ఇలాంటి శరణాలయాల్లో జరుపుకునేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిల్లలతోపాటు వారు భోజనాలు చేసి ఎందరికో స్ఫూర్తి నింపారు. ఇంకా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాలె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు, పారుపల్లి (ఆల్టెక్) రమేశ్, అనుమాల సిద్దార్థ, అనాథాశ్రమం నిర్వాహకులు లోకేష్, పరకాల ఉపేందర్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, జర్నలిస్టులు ఎం. ఏ. ఫయాజ్, ఉదయ్ ధీర్ , నగేష్ గౌడ్, శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడ మాస గోరింటాకు సంబరాలు

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 14:**
ఆషాడ మాసంలో గోరింటాకు సంబరాలు ఘనంగా జరుపుకోవడం తెలుగువారి సాంప్రదాయం.అని ఈ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల అందం పెరుగుతుందని, మహబూబాబాద్ రామచంద్రపురం మహిళలు పేర్కొన్నారు . సోమవారం కె రాణి , జి తార,జి వందన డి సరితా , బి నిహారిక ఎం జి భిందు , జి సుభాషిణి ,బి అరుణ ఎన్ ,రేణుక స్వాతి లు ఉమ్మడిగా గోరింటాకు తీసుకొని వచ్చి పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకుంటే సౌభాగ్యం కలుగుతుందని నమ్మకం అని ఆషాడ మాసంలో గోరింటాకు సంబరాలు జరుపుకోవడం వెనుక సాంస్కృతిక, ఆరోగ్యపరమైన కారణాలున్నాయని ఆషాడ మాసంలో కొత్తగా పెళ్లైన స్త్రీలు పుట్టింటికి వెళతారు. ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవడం ద్వారా వారు తమ సౌభాగ్యాన్ని గుర్తు చేసుకుంటారు, అలాగే తమ భర్తతో తిరిగి కలిసే వరకు సంతోషంగా ఉంటారు. గోరింటాకులో శరీర వేడిని తగ్గించే గుణం ఉంది. ఇది శరీరంలోని వేడిని తగ్గించి చల్లదనాన్ని ఇస్తుంది. అలాగే, గోరింటాకులో యాంటీసెప్టిక్ గుణాలు కూడా ఉన్నాయి. ఇవి చర్మ



ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఆషాడ మాసంలో, మహిళలు ఒకచోట చేరి గోరింటాకు పెట్టుకుంటూ, పాటలు పాడుతూ, ఆనందంగా గడుపుతారన్నారు .

## కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు**

**- ఆదర్శ పాఠశాలలోమాకే నామ్ సేఏక్ పేడ్ లాగావో కార్యక్రమం నిర్వహణ**



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 14**
కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణాన్ని రక్షించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు కోరారు. సోమవారంమండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోవిద్యార్థుల తల్లిదండ్రులతో మాకే నామ్ సే ఏక్ పెడ్ లగవో కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటించి‌ార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూపర్యావరణాన్ని పరిరక్షించే క్రమంలోమొక్కలు నాటడం అత్యుత్తమమైన పరిష్కారంఅనిఅన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటడం,వాటి సంరక్షణ చూసు కోవడం వంటివి అలవర్చుకొనిభవిష్యత్తులో పర్యావరణానికి హాని కలగకుండాచూసుకోవడంలో బాధ్యత వహిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి నూరుద్దీన్, రాంనర్సయ్య, సతీష్,సిహెచ్ జ్యోతి,నాగ మోహన్ రావు,ఎల్ యుగంధర్,కరుణశ్రీ,పి యుగంధర్, కుటుంబరావు, సక్రం,కవిత,అబ్దుల్ నబీ,నవీన్ కుమార్,షహనాజ్, లక్ష్మణ్ సింగ్,అంజుమ్ సుల్తానా,పి ఈ టి కొమురయ్య,9వ తరగతి బి సెక్షన్ విద్యార్థి సింగరం దీక్షిత్ తల్లిదండ్రులు స్వర్ణలత నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల పెంపు

**- ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే**

**- విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నేత పత్తిపాక తిరుపతా చారి**

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 14**
రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల 42% పెంపు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నేత పత్తిపాక తిరుపత చారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన బీసీ రిజర్వేషన్ పెంపు అమలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాలు లేక వెనకబాటుకు గురి అవుతున్న బీసీలు అన్ని రంగాల్లో రాణించడం కోసం రిజర్వేషన్లు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బీసీలంతా ఐకమత్యంతో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలన్నారు. రిజర్వేషన్లు పెంపుకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లతోపాటు మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

**- స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు కార్యాచరణ రూపొందించుకోవాలి**

**- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**



**తొవ్వ, దంతాలపల్లి, జులై. 14**
మండలం కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు దగ్గర పడ్డాయని కార్యకర్తలు అందరూ ఏకమై ఇంటింటికి తిరిగి పార్టీ గురించి ప్రచారం చేస్తూ ప్రజల మధ్య తిరుగుతూ ఉండాలని అన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుబొమ్మలని, రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులను అందరూ కలిసి కట్టుగా పోటీ తత్వం లేకుండా సూచిం చాలని అందరూ కలిసి గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోనూకల గౌతం రెడ్డి ఓలాద్రి మల్లారెడ్డి,నాగిరెడ్డి వెంకట్ రెడ్డి, వీరబోయిన కిషోర్,జాటోత్ కిషన్, దర్శనాల వెంకన్న, లింగయ్య, రొయ్యల సురేష్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపిటిసి లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ప్రతి ఎంపీ పంచ్ కొట్టాల్సిందే..

## లేదంటే అలవెన్స్‌లు కట్

న్యూఢిల్లీ, జూలై 14: వచ్చేవారం ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల నుంచి లోక్‌సభ సభ్యులకు నూతన హాజరు వ్యవస్థ అమల్లోకి రానుంది. సమావేశాలకు హాజరయ్యే సభ్యులు 'పంచ్' నమోదు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు అన్ని రకాల అలవెన్సులు పొందేందుకు సభ్యులకు ఈ నూతన హాజరు వ్యవస్థను అమల్లోకి తెస్తున్నారని తెలుస్తోంది. సమావేశాలు జరుగుతున్నప్పుడు, ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సభ్యుల హాజరీ పెంచేందుకు ప్రతిపాదించిన నూతన అటెండెన్స్ విధానం అమలు పట్ల స్పీకర్ ఓం బిర్లా ఆసక్తిగా ఉన్నారని సమాచారం. కాగిత రహితంగా పార్లమెంట్‌ను మార్చేందుకు ఓం బిర్లా గతేడాది డిజిటల్ అటెండెన్స్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి.

# సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇక్కట్లు

**పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలు తొలగించాలి**

**సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**



**తొవ్వ ,ప్రతినిధి జులై 14:**
సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇక్కట్లు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలు తొలగించాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి అన్నారు .సోమవారం జిల్లా కలెక్టర్ట్ లో అడిషనల్ కలెక్టర్ , జడ్పీ సీఈఓ కి సిపిఐ బృందం లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలను తొలగించాలని సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని వారి సమస్యలను నివృత్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు ముఖ్యంగా గత 10 ఏండ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలందరికీ 58 జీవో కింద ఇంటి పట్టాలు ఇస్తామని అర్జీలు స్వీకరించి 10,000 పదివేల మంది మహబూబాబాద్ పట్టణంలో అప్లై చేసుకుంటే కేవలం ఒకసారి 650 మందికి మరొకసారి 625 మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నో ఏళ్లుగా రేకులు వేసుకొని బెంగళూరు పెంకతో ఇల్లు నిర్మించుకొని ఇబ్బందులు పడుతూ నివాసముంటున్న పేద ప్రజలకు పట్టాలు లేవు అనే సాకుతో ఇందిరమ్మ ఇల్లు అధికారులు మంజూరి చేయడం లేదన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు వద్దిచరణ్,దార వీరన్న సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు

# ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుంది

**- కాంగ్రెస్ నాయకులు కవితకు మద్దతు తెలపడం సిగ్గుచేటు - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**తొవ్వ ,ప్రతినిధి ,జులై 14:**
బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు కవితకు మద్దతు తెలపడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఈ..సందర్భంగా పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదు.. కానీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని, ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండే ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ మిలాఖత్ కావడం అని స్పష్టమవుతుందని అన్నారు. ఎన్ని కుట్రలు,




కుతంత్రాలు ఎన్ని చీకటి ఒప్పందలతో దాడులు చేసిన బీసీ ఉద్యమం ఆగదని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డీసీపీకి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బీసీ కమిషన్ సైతం స్పందించిందని ఆయన అన్నారు

# తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మహిళా కమిషన్ కు తెలంగాణ జాగృతి నాయకుల ఫిర్యాదు**

**- మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట నాయకుల ఆందోళన**

**తొవ్వ హైదరాబాద్ జులై 11:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మహిళా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయంలో ఈమేరకు ఫిర్యాదు చేశారు. చైర్ పర్సన్ నేరెళ్ల శారద అందుబాటులో లేకపోవడంతో కమిషన్ సభ్యులు సుదం లక్ష్మీ, రేవతి రావు, ఉమ, అప్రోజ్ సహీనాకు ఫిర్యాదు అందజేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా చైర్మన్ అందుబాటులో లేకపోవడంపై జాగృతి నాయకులు అసహనం వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ అందుబాటులో లేరని చెప్తూ సెక్రటరీ సైతం ఫిర్యాదు లేఖను తీసుకోవడానికి అంగీకరించలేదని.. మహిళలను కించపరిచే వ్యక్తుల విషయంలో ఇలాంటి వైఖరి మంచిది కాదన్నారు. సభ్యులు స్పందించి ఫిర్యాదును చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లి తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళా జాగృతి అధ్యక్షురాలు మరిపల్లి మాధవి, సీనియర్ నాయకులు వరలక్ష్మీ, పడాల మనోజ, దేశపాక సుచిత్ర, సంధ్య రెడ్డి, షాహీన్, పరమేశ్వరి, కుసుమ రజిత, రజితా రెడ్డి తదితరులు ఉన్నారు.

**మహిళా కమిషన్ ఎదుట నాయకుల ఆందోళన**

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తమను కమిషన్ లోపలికి



అనుమతించకపోవడంపై తెలంగాణ మహిళా జాగృతి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు కమిషన్ గేట్లు మూసేశారని, తమను ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. రెండు గంటల పాటు మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట ఎండలో బైఠాయించి ఆందోళనకు దిగారు. మహిళలను కించపరిచిన వ్యక్తులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందా అని ప్రశ్నించారు. కమిషన్ చైర్ పర్సన్ జోక్యం చేసుకొని కొందరు నాయకులను లోపలికి అనుమతించడంతో ఆందోళన విరమించారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై భగ్గుమన్న జాగృతి శ్రేణులు

**రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు**



**తొవ్వ ,ప్రతినిధి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి శ్రేణులు భగ్గుమన్నాయి. పలుచోట్ల మల్లన్న దిష్టిబొమ్మలు దహనం చేశారు. సోమవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గల అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎల్ బీ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, సాంస్కృతిక ఉద్యమంలో ఎమ్మెల్సీ కవిత ఎంతో కీలకంగా వ్యవహరించారని నాయకులు గుర్తు చేశారు. బీసీలకు గొంతుక అయి పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన దిగజారుడు వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. మల్లన్న శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ జాగృతి హైదరాబాద్ నగర నాయకులు మనోజ్ గౌడ్, ఆనంద్, లింగం, శ్రీకాంత్, సంతోష్, కృష్ణ, పుట్ట శ్రీను ఆందోళన చేపట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ఎల్చాల దత్తాత్రేయ, కందుల మధు, కొప్పుల అర్జున్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఓయూలో ఆందోళన నిర్వహించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తెలుగు యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు శివరాజ్ యాదవ్, వినోద్, గంగాధర్, చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్యాంపస్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## పిఆర్ టీయు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**చర్ల, జులై 14**
సోమవారం రాష్ట్ర జిల్లా శాఖల పిలుపు మేరకు చర్ల మండలం లోని వివిధ పాఠశాలలు తిరిగి పిఆర్టియుటి ఎస్ సభ్యత్వాల నమోదు. కార్యక్రమం జరిగినది దీనిలో పిఆర్టియుటిఎస్ చర్ల మండల సభ్యులు అందరూ సభ్యత్వం తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ చర్ల మండల అధ్యక్షులు ఎస్ఎస్ఎస్ రవికుమార్ ప్రధాన కార్యదర్శి తుర్రం వీరభద్రం పున్నం,వేణు, శ్రీనివాస్ దారయ్య, గురుమూర్తి వీరమోహన్. పోడియంనాగేశ్వరరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు మంచి స్పందన సభ్యులలో కనిపించింది. సంఘం శరణం గచ్ఛామి అని మీకు త్వరలో మంచి పీఆర్సి ట్రాన్స్ఫర్‌తో కూడిన ప్రమోషన్స్, పెండింగ్ బకాయిలు. జనగణన చేసిన డబ్బులు ఇప్పించాలని సభ్యులు విన్నవించుకున్నారు. పైన తెలిపిన సమస్యలు వెంటనే తీర్చే విధం గా చర్యలు తీసుకొనేలా రాష్ట్ర శాఖకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి తెలియచేస్తామని విన్నవించుకున్నారు.

# విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

**గురుదేవ్ విద్యాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం**



**చర్ల, జులై 14**
చర్ల మండలంలో గల గురుదేవ్ విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులలో ఆంగ్లభాష యందు చక్కని అవగాన కల్పించాలన్న సత్సంకల్పం తో, ఆంగ్ల భాషలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ఎంతో వ్యయంతో కూడుకున్నదే అయినా కూడా ఐ ఎల్ ఏం బెంగుళూరు వారితో ఒప్పందం కుదుర్చుకుని,ఐఎల్ ఏం బెంగుళూరు వారి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభించడమైనది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థినీ విద్యార్థుల కు చక్కని శిక్షణ ఇచ్చుటకు ఐ ఎల్ ఏం బెంగుళూరు నుండి కుమారి.సౌజన్య శిక్షకులు గా నియమించబడ్డారు. సోమవారం ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్ , ఐ ఎల్ ఏం బెంగుళూరు నుండి విచ్చేసిన సందీప్ చేతుల మీదుగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించబడినది. ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్‌మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చుటకు ఎంతో సుదూరాల నుండి వచ్చేసిన కుమారి. సౌజన్యకు సందీప్‌కి మన పాఠశాలకు తమ సహకారాన్ని అందిస్తున్న ఐఎల్ఏం బెంగుళూరు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మావోయిస్టుల తుపాకులు స్వాధీనం

**చర్ల, జులై 14**




తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో సీనియర్ అధికా రుల మార్గదర్శకత్వంలో నక్సలైట్ల నిర్మూలన ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో సోమవారం నక్సలైట్ల ఉనికిపై నిఘా ఆధారంగా, డీ /ఎఫ్ కోయ్ 150 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ యొక్క సంయుక్త పోలీసు బృందం జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకల్గూడెం క్యాంప్ నుండి పుసంపార గ్రామ అటవీ ప్రాంతంలో నక్సల్ గస్తీ శోధన కోసం బయలుదేరింది. సోమవారం ఉదయం 11:18 గంటల ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా, భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు దాచిపెట్టిన నాలుగు భార్మర్ తుపాకులను పుసంపార గ్రామ అడవిలో స్వాధీనం చేసుకున్నారు. సైనికులందరూ సురక్షితంగా ఉన్నారు సెర్చ్ ఆపరేషన్ తర్వాత, అన్ని పార్టీలు సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చాయి.

## కోట శ్రీనివాస్ రావు కి సాగంటి మంజుల చిత్ర నివాళి

**హన్మకొండ, జూలై 14**
హనుమకొండ గోపాలపురానికి చేందిన ప్రముఖ ఆర్టిస్ట్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సాగంటి మంజుల ఇటీవల స్వర్గస్తులైన సినిమా రంగ ప్రముఖ






విలక్షణ నటుడు కోట శ్రీనివాస రావు కి తన చిత్రం తో నివాళి అర్పించారు. అలాంటి నటుణ్ణి కోల్పోవడం సినిమా రంగానికి తీరని లోటని అన్నారు. ఎక్కడున్న వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.



# ఎన్టీఆర్ లుక్‌పై ఫ్యాన్స్‌లో ఆందోళన..

### ఎందుకు ఇంత బక్కగా మారిపోయాడు..!



ఎటాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ "డ్రాగన్" అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇది తెలుగు సినిమా స్థాయిని మరో లెవెల్‌కి తీసుకెళ్లే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా నిలవనుందని ఇప్పటికే నిర్మాతలు స్పష్టం చేశారు. రవి శంకర్ ఇటీవలే ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఎంత ఊహించుకున్నా దానికన్నా ఎక్కువగా ఉంటుంది అని పేర్కొనటంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అయితే ఈ సినిమా కోసం ఎన్టీఆర్ హార్డ్ వర్క్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరోవైపు తారక్ లుక్ కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఎయిర్‌పోర్ట్‌లో బాగా సన్నబడిన ఎన్టీఆర్‌ని చూసి అభిమానులు ఆశ్చర్యపోయారు. అంతకుముందు కళ్యాణ్ రామ్ సినిమా "అర్జున్ సన్నాఫ్ వైజయంతి" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కనిపించిన తారక్‌కి ఇప్పటి తారక్‌కి చాలా తేడా ఉంది. ఆయన మరింత సన్నగా మారడంతో అందరు స్టన్ అయిపోయారు. అయితే ఇలా మారడానికి కారణం డ్రాగన్ సినిమాలోని తన పాత్ర కోసమే అని తెలుస్తుంది. ప్రశాంత్ నీల్ సూచనల మేరకే తారక్ ఇలా ట్రాన్స్ఫర్మేషన్ అయ్యారని ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్నాయి. సినిమా కథ 1960-70ల బెంగాల్ నేపథ్యంలో సాగనుందని, ఇందులో ఎన్టీఆర్ మాఫియా డాన్‌గా కనిపించనున్నారని సమాచారం. అప్పటి రాజకీయ పరిణామాలు, గ్యాంగ్ వార్స్ ఆధారంగా సినిమా సాగుతుందని టాక్.

అంతేకాక, చైనాలోని గోల్డెన్ ట్రయాంగిల్‌ను శాసించిన మాఫియా డాన్ జావో వీ జీవిత కథ ఆధారంగా కథను మలచినట్టు వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్, బ్లాక్ బస్టర్ రేంజ్‌లో కథన శైలి ఈ సినిమాకి స్పెషల్ ఎట్రాక్షన్ కానున్నాయి. కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. "డ్రాగన్" 2026 జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం కోసం అభిమానులు చాలా క్యూరియాసిటీతో ఎదురుచూస్తున్నారు. మరి తారక్ డ్రాగన్‌తో ఎలాంటి రికార్డ్స్ సృష్టిస్తాడో చూడాలి.

# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డె

బ్యూటీ పూజా హెగ్దే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

### అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్

బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది.

# బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146



# డాక్టర్ కాపురంలో ఇంస్టాగ్రామ్ చిచ్చు
## ప్రియురాలు ఎంట్రీతోనేనని ఆరోపణలు
## కఠినంగా శిక్షించాలని మృతురాలి తల్లిదండ్రుల డిమాండ్

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
epaper.thovvanews.in

**తొవ్వ హనంకొండ ,జులై 14:**
వైద్య దంపతుల కుటుంబంలో రీల్స్ చిచ్చు రేపింది. డాక్టర్ ఓ అమ్మాయితో ప్రేమాయణం సాగించగా తట్టుకోలేని భార్య సూసైడ్ చేసుకుంది. ఈ దారుణం హనుమకొండజిల్లా హసనపర్తిలో చోటుచేసుకుంది. అల్లాడి సృజన్ – ప్రత్యూష వృత్తిరీత్యా డాక్టర్లు. కొన్నాళ్లు బాగానే సాగి వీరి కాపురంలో భర్త ప్రేమాయణం చిచ్చు రేపింది. సృజన్ కార్డియాలజిస్టుగా పనిచేస్తుండగా.. ప్రత్యూష డెంటిస్ట్ కొన్నాళ్ల క్రితం డాక్టర్ సృజన్ ను సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఇంటర్వ్యూ చేసింది. ఆ వీడి యోలను రీల్స్ ప్రమోట్ చేయడంతో ఇద్దరి మధ్య పరిచయం స్నేహంగా ఆపై ప్రేమగా మారింది. విషయం ప్రత్యూషకు తెలియడంతో నిలదీసింది. పలుమార్లు ఇద్దరి మధ్య గొడవలు కూడా జరిగినట్లు ప్రత్యూష తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. భార్య తానుండగా.. మరో యువతిని భర్త ప్రేమించ డాన్ని భరించలేకపోయిన ప్రత్యూష ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు. తమ కూతురి చావుకి కారణమైన అల్లుడిని, ఆ యువతిని శిక్షించాలని ప్రత్యూష తల్లి దండ్రులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీకు సామెతలు తెలిస్తే బుక్ లో రాసుకో.. మహిళల మీద ప్రయోగించకు
## తీన్మార్ మల్లన్నపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్.




**తొవ్వ ,ప్రతినిధి ,జులై 14:**
ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న- కల్వకుంట్ల కవిత మధ్య వివాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సోమవారం గాంధీ భవన్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు తప్పు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలకు తావు లేదు. తెలంగాణలో కొన్ని సామెతలు ఉంటే ఉండొచ్చు.. కానీ మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడటం కరెక్ట్ కాదని అన్నారు. అంతేగాకుండా.. తీన్మార్ మల్లన్న ఆఫీస్ మీద కవిత అనుచరులు కూడా దాడులు చేయడం మంచి పరిణామం కాదని అన్నారు. పోలీసులు ఉన్నారు.. న్యాయ వ్యవస్థలు ఉన్నాయి.. ఇవన్నీ వదిలేసి నేరుగా దాడులకు పాల్పడటం ఏంటని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ పార్టీ అమితంగా గౌరవిస్తుందని అన్నారు. అనంతరం కేంద్రంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణల

# మనమేం చేద్దాం ...
## కేసీఆర్ తో, కేటీఆర్, హరీశ్ రావు భేటీ

**ఎమ్మెల్సీ కవిత, మల్లన్న ఇష్యు పై కాంగ్రెస్ పార్టీ స్పందన ...**
**మల్లన్న వర్సెస్ కవిత పై సొంత పార్టీ బి ఆర్ ఎస్ స్పందన ఏంటి ?**

**తొవ్వ డెస్క్ జులై 14:**



తెలంగాణలో ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్నపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తున్న దరిమిలా రాష్ట్ర రాజకీయాల్లోనూ ఇది తీవ్ర ప్రకంపనలు రేపుతు న్న మల్లన్న వర్సెస్ కవిత ఇష్యూ పొలిటి కల్ హీట్గా మారింది. ఈ విషయం పై కాంగ్రెస్ పార్టీ ఏకంగా మల్లన్న ను టార్గెట్ చేస్తూ అటు పీసీసీ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఇటు బిసి మంత్రి పొన్నం ఏకంగా మల్లన్న తప్పు చేశాడంటూ మాట్లాడటం కాంగ్రెస్ శ్రేణులు కవిత కు అనుకూలంగా ఉండటం తో రాష్ట్ర రాజకీయాల్లో ఎం జరుగుతుందనే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి ఇది ఇలావుంటే సొంత పార్టీ బి ఆర్ ఎస్ బాస్ మాత్రం స్పందించలేదు సోమవారం ఈ పరిణామాలపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ అయ్యారు. నందినగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు, కవిత అనుచరుల దాడి ఘటన పరిణామాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలపై బీఆర్ఎస్ ఇప్పటి వరకు సైలెంట్ గా ఉంది. కవితపై మల్లన్న చేసిన వ్యాఖ్యలపై కానీ, మల్లన్న కార్యాలయంపై కవిత అనుచరులు దాడి చేసిన అంశంపై కానీ బీఆర్ఎస్ స్పందించలేదు. ఇటీవల బీఆర్ఎస్ తో కవితకు పొసగడం లేదనే చర్చ కూడా జరుగుతోంది. అందువల్లే కవిత విషయంలో బీఆర్ఎస్ మౌనంగా ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో గులాబీ బాస్ కేటీఆర్, హరీశ్ రావు భేటీ ఆసక్తిగా మారింది. మల్లన్న వర్సెస్ కవిత విషయంలో పార్టీ ఎలాంటి స్టాండ్ తీసుకోబోతునదనేది ఉత్కంఠ రేపుతోంది.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

**తొవ్వ .ములుగు ,జులై 17:**
ములుగు జిల్లాలో మా వోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు అంటించారు. నక్సల్స్ అజ్ఞాత జీవితం పై చర్చ మొదలైంది. వెంకటాపురం, వాజేడు మండలాల్లోని ప్రధాన కూ డళ్లలో "ఆత్మరక్షణ ప్రజా ఫ్రంట్ – తెలంగాణ" పేరు తో వాల్ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లు మావోయిస్టు అగ్రనాయకత్వాన్ని ఉద్దేశిస్తూ ప్రస్తావించిన సందేశం నూతనంగా, ఆత్మవిమర్శాత్మకంగా ఉండ టం గమనార్హం. పోస్టర్లలో 'సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా' అంటూ ప్రారంభ మవుతూ, 40 ఏళ్లుగా మావోయిస్టులు నమ్మిన సిద్ధాంతం సామాన్య ప్రజలకు ఎప్పుడైనా ఆశాకిర ణంగా మారిందా ప్రశ్నను లేవనెత్తారు. కాలంతో కలిసి మారని ఉద్యమాలు ఎలా ప్రజల మద్దతునుకోల్పోతాయో, ఒకప్పుడు ధ్యేయంగా భావించిన మార్గాలు ఎలా జనాభావాలను దూరం చేసుకు న్నాయో ఈ సందేశం హృద్యంగా వివరించుకుంది. ఆత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పో తున్న ఉద్యమబాట మోడువారిన బీడులా మారింద ని ఉద్యమ వైఫల్యాన్ని పరోక్షంగా గుర్తించారు.



# రోగిపై అత్యాచారయత్నం!
## ఆస్పత్రిలో చేరిన మహిళ పై వార్డు బాయ్ ఘాతుకం
## హైదరాబాద్లో దారుణ ఘటన



**తొవ్వ సిటీ ఇంచార్జ్ జులై 13:**
రోగిపై ఆస్పత్రి సిబ్బంది అత్యాచారయత్నం చేసిన ఘటన హైదరాబాద్లో చోటుచేసుకుంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ రోగిపై వార్డు బాయ్ అత్యాచారయత్నం చేశాడు. ఈ ఘటన నగరంలోని విద్యానగర్ ఆంధ్ర మహిళా సభ ఆస్పత్రిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో ఓ మహిళ చికిత్స పొందుతుంది. మహిళా రోగి ఒంటరిగా ఉండటం గమనించిన వార్డు బాయ్ ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అప్రమ త్తమైన మహిళ.. తనను కాపాడాలని బిగ్గరగా కేకలు వేసింది. మహిళ అరుపులతో వెంటనే అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకొని.. వార్డు బాయ్ను పట్టుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు అతన్ని చితకబాదారు. అనంతరం అతనిపై నల్లకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.